# శివశక్తి పాయింట్... మొదటి భౌగోళిక మ్యాప్

## పోటీ పరీక్షల ప్రత్యేకం
## కరెంట్ అఫైర్స్

### కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్(సీపీఐ)-2024

- ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అనే సంస్థ వెలువరించిన వార్షిక కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్(సీపీఐ)-2024 నివేదికలో భారత్ 38 పాయింట్లతో మొత్తం 180 దేశాల్లో 96వ స్థానంలో నిలిచింది.
- 2023లో 39 పాయింట్లతో 93వ స్థానంలో, 2022లో 40 పాయింట్లతో 85వ స్థానంలో నిలిచింది.
- ప్రభుత్వ స్థాయిలో అవినీతి ఏ మేరకు ఉందో నిపుణులు, వ్యాపారవేత్తల అభిప్రాయాలు తీసుకుని ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సున్నా నుంచి 100 మధ్య పాయింట్లను కేటాయించింది. సున్నా అయితే అవినీతి ఎక్కువని (highly corrupt), 100 అయితే అవినీతి రహితమని (very clean) పేర్కొంది.
- అవినీతి తక్కువగా ఉన్న టాప్-5 దేశాలు: డెన్మార్క్ 1, ఫిన్లాండ్ 2, సింగపూర్ 3, న్యూజిలాండ్ 4, లక్సెంబర్గ్, నార్వే, స్విట్జర్లాండ్ 5
- 2024లో అవినీతి ఎక్కువగా చిట్టచివరి 5 దేశాలు: సిరియా 177, వెనిజులా 178, సోమాలియా 179, సౌత్ సూడాన్ 180



- భారత్ పొరుగు దేశాలైన పాకిస్థాన్ 135, శ్రీలంక 121, బంగ్లాదేశ్ 149, చైనా 76వ స్థానాల్లో నిలిచాయి.

**ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్**

- ఇది 1993లో జర్మనీలోని బెర్లిన్‌లో స్థాపించిన ఒక అంతర్జాతీయ ప్రభుత్వేతర, లాభాపేక్ష లేని సంస్థ.
- ప్రపంచ దేశాల్లో అవినీతి స్థాయిని అంచనా వేసి, నిర్మూలించేందుకు ప్రయత్నిస్తుంది.
- ఇది ఇచ్చే ఇండెక్స్‌లు: గ్లోబల్ కరప్షన్ బారోమీటర్, కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్

### పబ్లిక్ హెచ్ఐవీ పరీక్ష చేయించుకున్న తొలి ప్రధాని

- బ్రిటన్‌లో నేషనల్ హెచ్ఐవీ టెస్టింగ్ వీక్ సందర్భంగా బ్రిటన్ (యూకే) ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్ఐవీ పరీక్షను చేయించుకున్నారు. హెచ్ఐవీ (HIV) పరీక్ష ఎంతో ముఖ్యమైనదని, దేశ ప్రజలంతా ముందుకొచ్చి టెస్టులు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.
- జీ7 నాయకుల్లో బహిరంగంగా హెచ్ఐవీ పరీక్ష చేయించుకున్న తొలి ప్రధానిగా స్టార్మర్ రికార్డు సృష్టించారు.
- బ్రిటన్ హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ ప్రకారం దేశంలో దాదాపుగా 4,700 మంది నిర్ధారణ కాని హెచ్ఐవీతో జీవిస్తున్నారని...వారిని కనుగొనేందుకు యూకే ప్రభుత్వం ఒక యాక్షన్ ప్లాన్ సైతం రూపొందించింది. 2030 నాటికి పూర్తిగా హెచ్ఐవీని అంతం చేయాలని లక్ష్యంగా యూకే ప్రభుత్వం పెట్టుకుంది.





### ఉన్నత విద్యా సంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్)

- రాష్ట్రాలు, రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ద్వారా నాణ్యమైన ఉన్నత విద్యా వ్యాప్తి (Expanding Quality Higher Education through States and State Public Universities) పేరుతో నీతి ఆయోగ్ ఒక నివేదికను విడుదల చేసింది. 2021-22లో తీసుకున్న లెక్కల ఆధారంగా పలు అంశాలను ఈ నివేదిక వెల్లడించింది.

**ముఖ్యాంశాలు**

- ఉన్నత విద్యా సంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో సాధనలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన రాష్ట్రాలు: తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, కేరళ
- ఫ్రంట్ రన్నర్స్ (ముందు వరుస) కేటగిరిలో నిలిచిన రాష్ట్రాలు: సిక్కిం, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, కర్ణాటక
- ఉన్నత విద్యా సంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో వెనుకబడ్డ రాష్ట్రాలు: ఛత్తీస్‌గఢ్, నాగాలాండ్, జార్ఖండ్, బీహార్
- తమిళనాడు, గోవా, కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి-అధ్యాపక నిష్పత్తి అతి తక్కువగా ఉండగా, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లో ఈ నిష్పత్తి గరిష్ఠంగా ఉంది.
- దేశంలో మొత్తంగా 1,168 విశ్వవిద్యాలయాలు ఉండగా, వీటిల్లో 495 రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు (ఎస్‌పీయూ) ఉన్నాయి. కర్ణాటకలో అత్యధికంగా 43 ఎస్‌పీయూలు ఉన్నాయి.
- గత దశాబ్ద కాలంలో ఉన్నత విద్య ప్రవేశాల్లో బాగా మెరుగుపడిన రాష్ట్రాల్లో అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ పశ్చిమ బెంగాల్ ఉన్నాయి.
- అత్యధిక కళాశాలల సాంద్రత ఉన్న రాష్ట్రాలు: కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, కేరళ.
- అతి తక్కువ కళాశాలల సాంద్రత ఉన్న రాష్ట్రాలు: మణిపూర్, బీహార్, జార్ఖండ్.

**[కళాశాలల సాంద్రత (కాలేజ్ డెన్సిటీ) 18 నుంచి 23 ఏళ్ల మధ్య వయసున్న ప్రతి లక్ష మందికి అందుబాటులో ఉన్న కళాశాలల సంఖ్య సగటు.]**

- ఎక్కువ విశ్వవిద్యాలయాల సాంద్రత గల రాష్ట్రాలు: సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, లఢక్, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, ఉత్తరాఖండ్
- విశ్వవిద్యాలయాల జాతీయ సగటు సాంద్రత 0.8 మాత్రమే. అత్యధిక జనాభా ఉన్న ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలో జాతీయ సగటు కంటే తక్కువగా కేవలం 0.2 మాత్రమే ఉన్నాయి.
- దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలలు భారీగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో సమానంగా లేదని నీతి ఆయోగ్ నివేదిక అభిప్రాయపడింది. అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రాల్లో ఈ పెరుగుదల ఎక్కువగా లేదని తెలిపింది.
- ఈ నివేదిక, జాతీయ పరిశోధనా విధానం అవసరాన్ని నొక్కి చెప్పింది. పరిశోధన, విజ్ఞాన రంగాల్లో ప్రముఖ రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను (ఎస్‌పీయూలు) భాగస్వాములను చేయాలని సూచించింది. భారతీయ ఉన్నత విద్యలో ఎస్‌పీయూలకు 81శాతం భాగస్వామ్యముందని తెలిపింది. జీడీపీలో 6 శాతం కేటాయించాలని సూచించింది.
- ఉన్నత విద్యకు జీఎస్‌డీపీలో బీహార్ 1.56 శాతం, మణిపూర్ 1.56శాతం, మేఘాలయ 1.33 శాతం ఖర్చు చేస్తున్నాయి.
- 1950-51లో దేశంలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 0.4 శాతం ఉండగా ఇప్పుడు 71 రెట్లు పెరిగిందని ఈ నివేదిక తెలిపింది.

### లంపీ స్కిన్ డిసీజ్‌కి తొలి టీకా

- భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ బయోవెట్ ప్రైవేట్ లిమిటెడ్ లంపీ స్కిన్ డిసీస్ (ఎల్ఎస్‌డీ)కి బయో లంపీ వ్యాక్సిన్‌ను దేశంలో తొలిసారి అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటికే దీనికి సీడీఎస్‌సీవో (సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) నుంచి లైసెన్సు కూడా వచ్చింది.
- ఈ టీకాను హిస్సార్‌లోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్-ఎన్ఆర్‌సీఈ) అందించిన ఎల్ఎస్‌డీ వైరస్/రాంచీ/ 2019 వ్యాక్సిన్ స్ట్రెయిన్‌తో బయోవెట్ కంపెనీ అభివృద్ధి చేసింది.
- మూడు నెలల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పశువులకు సంవత్సరానికి ఒకసారి ఈ వ్యాక్సిన్ వేయాలి.
- ఈ లంపీ స్కిన్ వ్యాధి వల్ల దేశంలో రెండేళ్లలో 2 లక్షల పశువులు చనిపోయాయి. ఇంకొన్ని లక్షల పాడి పశువులు పాలు రాకుండా వట్టిపోయాయి. ఈ టీకాను పాడి పశువులకు వేయిస్తే, ఎల్ఎస్‌డీ వ్యాధి తీవ్రత తగ్గుముఖం పట్టి, పాల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంటుంది. ఫలితంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుంది.

**ఏమిటీ లంపీ స్కిన్ డిసీజ్?**

- పశువుల్లో లంపీ స్కిన్ వ్యాధి లంపీ స్కిన్ డిసీజ్ వైరస్ (కాప్రిపాక్స్‌వైరస్) కారణంగా సంభవిస్తుంది. ఈ వైరస్ పోక్స్విరిడే కుటుంబానికి చెందింది. గోట్ పాక్స్, షీప్ పాక్స్ వైరస్‌లు కూడా కాప్రిపాక్స్‌వైరస్ లో భాగమే. లంపీ స్కిన్ డిసీజ్ వైరస్‌ని నీత్లింగ్ వైరస్ అని కూడా అంటారు.
- ఈ వైరస్ దోమలు, కీటకాలు, ఇతర కుట్టే కీటకాల ద్వారా వ్యాపిస్తుంది.
- ఇది సోకిన పశువులు జ్వరం బారినపడడమే కాకుండా వాటి చర్మంపై గడ్డలు ఏర్పడుతాయి. వాటిపై రక్తాన్ని పీల్చే దోమలు, పురుగులు వాలి కుట్టినప్పుడు తీవ్ర రక్తస్రావం అవుతుంది. ఫలితంగా కొన్ని రోజుల్లోనే బరువు కోల్పోవడంతో పాటు పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. దీంతో పాటు శ్వాస, లాలాజల స్రావాలు కూడా మరింత ఎక్కువై పశువుల మరణానికి దారితీస్తుంది.

### శివశక్తి పాయింట్

- ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా 2023, ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రదేశానికి 'శివశక్తి' అని భారతదేశం పేరు పెట్టింది. ఈ ప్రాంతం(శివశక్తి) భూమిపై జీవం ఆవిర్భవించడానికి ముందే ఆవిర్భవించిందని ఇస్రో శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించారు. చంద్రుడి దక్షిణ ధ్రువానికి దగ్గరగా ఉన్న ఈ ప్రాంతానికి సంబంధించిన తొలి భౌగోళిక పటాన్ని 'ఇండియన్ ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ(PRL)' బృందం రూపొందించింది.
- ఈ పటాన్ని విశ్లేషించిన శాస్త్రవేత్తలు ఇది 370 కోట్ల(3.7 బిలియన్) సంవత్సరాల పూర్వం ఏర్పడి ఉంటుందని అంచనా వేశారు. భూమిపై తొలి జీవ రూపాలు కూడా అదే సమయంలో ఆవిర్భవించాయి.



- భౌగోళిక మ్యాపింగ్ అనేది ఓ ప్రాథమిక ప్రక్రియ అని ల్యాబొరేటరీ బృందం పేర్కొంది. ఒక గ్రహం ఉపరితల ఆకృతి ప్రాదేశిక, తాత్కాలిక క్రమాలను అర్థం చేసుకోవడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా 2023, ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా ల్యాండ్ అవడంతో చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న తొలి దేశంగా న్యూ రికార్డు సృష్టించింది.

మల్లవరపు
బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



### విద్య, ఉద్యోగ సమాచారం

**బెల్‌లో..**

బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 57
- పోస్టులు: టీచింగ్, నాన్ టీచింగ్
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 1
- వెబ్‌సైట్: https://bel-india.in/manufac turing-units/bangalore-unit-2

**సైంటిస్టు పోస్టులు...**

నాగపూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ డిజైన్ సెంటర్‌లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 8
- పోస్టులు: సైంటిస్టు (1, 2, 3ఎ, 3బి)
- అర్హతలు: పోస్టును బట్టి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్, ఎంఈ/ఎంటెక్ లేదా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 24
- వెబ్‌సైట్: https://jnarddc.gov.in

**ఐఐఎఫ్‌సీఎల్ లో...**

ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఐఐఎఫ్‌సీఎల్)లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: గ్రేడ్ బీ మేనేజర్
- అర్హతలు: సంబంధిత విభాగంలో మాస్టర్స్ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి
- ఎంపిక: రాతపరీక్ష ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 1
- వెబ్‌సైట్: https://iifcl.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్-1 : జనరల్ ఎస్సే, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# సియాచిన్ హిమనీనదం ఏ లోయలో ఉంది?

## గ్రూప్స్, గ్రూప్ -డి ప్రత్యేకం
## జనరల్ నాలెడ్జ్



మార్చి 11 తరువాయి

**భారతదేశం - నైసర్గిక స్వరూపాలు**

**24. కింది వాటిలో 'ధౌలాధర్' పర్వత శ్రేణికి చెందిన అంశాన్ని గుర్తించండి.**
ఎ. ఇది హిమాచల్ హిమాలయాల్లో రావి నదికి ఆగ్నేయంగా హిమాచల్ ప్రదేశ్‌లో విస్తరించి ఉంది
బి. ధౌలాధర్ శ్రేణిలో ఎత్తయిన శిఖరం 'వైట్ మౌంటేన్'
సి. సిమ్లా, డౌల్హౌసి, దర్మశాల, ఖజ్జయిర్ వేసవి విడిది కేంద్రాలు ధౌలాధర్ శ్రేణిలో ఉన్నాయి
డి. ధౌలాధర్ పర్వత శ్రేణికి సమీపంలో కంగ్రాలోయ ఉంది
1) ఎ, బి, డి 2) ఎ, సి
3) ఎ, బి, సి, డి 4) బి, సి, డి

**25. కింది వాటిలో తప్పుగా జతపరచినది గుర్తించండి.**
1. పంబన్ ద్వీపం - ఇండియా, శ్రీలంక మధ్య ఉంది
2. డంకన్ పాస్ - దక్షిణ అండమాన్ - లిటిల్ అండమాన్ మధ్య ఉంది
3. 9 డిగ్రీస్ ఛానల్ - సుహేలీ దీవి, మినికాయ్ దీవుల మధ్య ఉంది
4. 10 డిగ్రీస్ ఛానల్ - లిటిల్ అండమాన్ - గ్రేట్ అండమాన్ మధ్య ఉంది

**26. దేశ సరిహద్దులకు సంబంధించి కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. అసోం-బంగ్లాదేశ్, భూటాన్
బి. బీహార్ - నేపాల్
సి. సిక్కిం-భూటాన్, నేపాల్, చైనా
డి. మేఘాలయ-బంగ్లాదేశ్
1) ఎ, బ, సి 2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి 4) డి, సి

**27. హిమాలయాలకు సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి.**
ఎ. విరూపకారక బలాల వల్ల ఏర్పడినవి
బి. ప్రపంచంలో ఎత్తయిన శిఖరాలని కలిగినవి
సి. అతి తక్కువ వయస్సు గల ముడుత పర్వతాలు
డి. వయస్సులో టెర్షియోరరీ యుగానికి చెందినవి
1) ఎ, బి, సి, డి 2) ఎ, డి
3) ఎ, బి, డి 4) బి, సి, డి

**28. కింది వాటిని జతపరచండి.**
1. కామెత్ శిఖరం ఎ. అరుణాచల్‌ప్రదేశ్
2. నామ్చాబార్వా బి. జమ్ముకశ్మీర్
3. కాంచన జంగా సి. ఉత్తరాఖండ్
4. నంగా పర్బత్ డి. సిక్కిం
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
3) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
4) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి

**29. భారతదేశ భౌగోళిక ప్రాంతానికి చెందిన కింది అంశాల్లో సరైనది గుర్తించండి.**
ఎ. భారతదేశ ఉత్తరభాగం ఎంతగానో విస్తరించిన వివిధ శిఖరాలు, లోయలు, లోతైన కనుమలతో కూడిన పర్వత శ్రేణులతో ఉంది
బి. దక్షిణ భాగం అతి ప్రాచీన అగ్ని+నిస్+ఆర్కేయన్ శిలతో నిర్మితమైన కొండలు, పీఠభూములతో విస్తరించి ఉంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**30. కింది వాటిలో సరికానిది ఏది?**
1) అమర్‌కంటక్ పీఠభూమిలో జన్మిస్తున్న ప్రధాన నది వ్యవస్థ - నర్మద, దామోదర్
2) మాల్వా పీఠభూమికి దక్షిణంగా ఉన్న పర్వతాలు- వింధ్యా పర్వతాలు
3) మైకల్ పీఠభూమిలోని వింధ్యా పర్వతాలతో అమర్‌కంటక్ శిఖరం నర్మద నది జన్మస్థానం
4) పశ్చిమ కనుమలను మహారాష్ట్రలో సహ్యాద్రి పర్వతాలు అంటారు

**31. జతపరచండి.**
1. సిక్కిం ఎ. కేదార్‌నాథ్
2. నేపాల్ బి. ధవళగిరి
3. జమ్మూకశ్మీర్ సి. కాంచన జంగ
4. ఉత్తరాఖండ్ డి. నంగా పర్బత్
1) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
2) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**32. కింది వాటిలో అరుణాచల్ ప్రదేశ్‌లోని కనుమలు ఏవి?**
1) బొమ్‌డిలా కనుమ-టిబెట్-లాసాను కలుపుతుంది
2) బమ్‌లా కనుమ - దేశ ఈశాన్య సరిహద్దులో ఉన్న కనుమ
3) థిహంగ్ కనుమ - ఇది అరుణాచల్ ప్రదేశ్‌ను మాండలే‌తో కలుపుతుంది
4) జెలప్‌లా కనుమ - ఇది లాసాను భారత్‌తో అనుసంధానం చేస్తుంది

**33. కింది వాటిలో సరైన ప్రతిపాతనను గుర్తించండి.**
ఎ. భారతదేశంలో అతిపెద్దది, ప్రపంచంలో అత్యంత ఎత్తయిన ముద్ద భూమి-సియాచిన్ హిమనీనదం
బి. సియాచిన్ హిమనీనదం 'నుబ్రా' లోయలో ఉంది
సి. ట్రాన్స్ హిమాలయాలను పాకిస్థాన్‌లో 'సులేమాన్', కిర్థల్ పర్వతాలుగా పిలుస్తారు
1) ఎ, సి 2) ఎ, బి, సి
3) బి, సి 4) ఎ, బి

**34. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. హిమాలయాలను ప్రాంతీయంగా నది ప్రాధాన్యత ఆధారంగా 5 భాగాలుగా విభజిస్తే అందులో సింధు-సట్లెజ్ నదుల మధ్య విస్తరించి ఉన్నవి పంజాబ్ హిమాలయాలు. ఇవి జోజిలా, బుర్జిలా, షిప్‌కిలా కనుమలకు పండ్ల తోటలకు ప్రసిద్ధి
బి. ఎవరెస్ట్, కాంచనజంగా, నాథులా జెలాప్‌లా కనుమలు, ఎత్తయిన శిఖరాలు కేంద్ర హిమాలయాల్లో ఉన్నాయి
సి. బద్రీనాథ్, కేదార్‌నాథ్, నందాదేవి, గంగోత్రి వంటి మత సందర్శక కేంద్రాలు 'కుమయూన్ హిమాలయాలు' ఉన్నాయి.
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, బి

**35. కింది వాటిలో ఉత్తర మైదానాలకు చెందని ప్రధాన అంశం ఏది?**
1) సింధూ నది లోయ నుంచి తీస్తా నదుల మధ్య హిమాలయాలకు అతి దిగువ ఉన్న శివాలిక్ శ్రేణుల పాదాల వెంట విసనకర్ర ఆకారంలో గల గుళక రాళ్ల అవక్షేపిత క్షేత్రాన్ని బాబర్ నేలలు అంటారు
2) టెరాయి నేలలో సింధూ నాగరికత కాలం నుంచి ఈ మైదాన ప్రాంతంలో జనాభా పెరిగింది
3) కల్సూబాయ్, సాల్వార్ పర్వత శిఖరాలు ఉత్తర మైదానంలో అంతర్భాగం
4) రే/కల్లార్ నేలలు పంజాబ్/హర్యానా/ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి

**36. కింది వాటిలో రాజస్థాన్ మైదానంలోని ప్రధాన అంశం ఏది?**
ఎ. రాజస్థాన్ మైదానంలోని పశ్చిమ ప్రాంతంలో శుష్క శీతోష్ణస్థితి గల ప్రాంతమే మరుస్థలి భూభాగం
బి. ఎడారి ప్రాంతంలో వీక్షించగలిగే ఉప్పునీటి జలభాగాలను దాండియాలు/ ప్లయాలు అని పిలుస్తారు
సి. భారతదేశంలోని థార్ ఎడారిలోని ప్రముఖ నగరాలు జోధ్‌పూర్, జైసల్మేర్, బికనీర్
డి. ఎడారి ప్రాంతంలో సంభవించే ఇసుక తుఫాన్‌లను సైమన్స్ అంటారు
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, డి 4) పైవన్నీ

**37. కింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.**
ఎ. పవన నిక్షేపం చర్య వల్ల ఎడారి ప్రాంతాల్లో ఆవిర్భవించిన ఇసుక దిబ్బలను థెయిన్స్ అంటారు
బి. రెండు నది ప్రవాహాల మధ్య నిక్షేప్తమై ఉన్న భూభాగాన్ని దోబ్స్ లేదా అంతర్వేది అంటారు
సి. పంజాబ్/ హర్యానా మైదానాల్లోని నూతన ఒండ్రు మట్టి నేలలను బీట్స్ అంటారు
1) ఎ 2) బి 3) సి 4) పైవేవీకావు

**38. జతపరచండి.**
1. దొడబెట్ట ఎ. ఆరావళి పర్వతాలు
2. ధూప్‌గర్ బి. పశ్చిమ కనుమలు
3. అనైముడి సి. సాత్పూరా పర్వతాలు
4. గురుశిఖర్ డి. నీలగిరి పర్వతాలు
1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
4) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి

**39. కింది వాటిలో కొంకణ్ రైలు మార్గం ఏ కనుమల నుంచి ప్రయాణిస్తుంది**
ఎ. థాల్ ఘాట్ కనుమ
బి. బోర్‌ఘాట్ కనుమ
సి. పాల్‌ఘాట్ కనుమ
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, డి 4) బి, సి

**40. కింది వాటిలో సరైన అంశం?**
ఎ. దేశంలో క్రాంతి చీర మైదానంగా పిలిచేది - వంగా
బి. ఆసియా/దేశంలో ఎత్తయిన జలపాతం జోగ్ జలపాతం కర్ణాటక రాష్ట్రంలో కెనరా తీరంలో ఉంది
సి. దక్షిణ భారతదేశపు పై కప్పుగా పిలిచే ప్రాంతం - కర్ణాటక ప్రాంతం
1) ఎ 2) ఎ, బి
3) బి, సి 4) పైవన్నీ

**41. కింది వాటిని పరిశీలించి సరైనది గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : పశ్చిమ తీర మైదానం వెడల్పు క్రమంగా తగ్గుతుంది
కారణం (ఆర్) : పశ్చిమ తీర మైదానం ఒక నిమజ్జిత మైదానం
1) (ఎ), (ఆర్) నిజమైనవి, (ఎ) కి (ఆర్) సరైన వివరణ
2) (ఎ), (ఆర్) నిజమైనవి, (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైనది, (ఆర్) సరైన వివరణ కాదు
4) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

**42. కింది ప్రవచనాలను పరిశీలించి సరికానిది గుర్తించండి.**
ఎ. పశ్చిమ తీర మైదానంతో పోలిస్తే తూర్పుతీర మైదానం తక్కువ వెడల్పును కలిగి ఉంటుంది
బి. పశ్చిమ తీర రేఖ అనేక చోట్ల చీలిపోయి ఉన్నందువల్ల, పశ్చిమ తీరం వెంబడి ఉన్న ఓడరేవులన్నీ సహజసిద్ధ ఓడరేవులుగా ఉన్నాయి
సి. కృష్ణా-గోదావరి నదుల మధ్య తూర్పు తీర మైదానం ఎక్కువ వెడల్పుగా ఉంది
డి. తూర్పు తీరంలో అతిపొడవైన తీర రేఖగల రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ (973.7 కి.మీ.)
1) ఎ, సి, డి 2) ఎ
3) ఎ, డి 4) సి

**43. కింది వాటిలో ప్రధాన భూభాగ పరిధిలో ఉన్న తీర రేఖ కలిగిన దేశంలోని కేంద్రపాలిత ప్రాంతాలు ఏవి?**
1) లక్షద్వీప్, అండమాన్ అండ్ నికోబార్ దీవులు
2) పుదుచ్చేరి, డామన్, జమ్మూ (దాద్రానగర్ హవేలీ)
3) లక్షద్వీప్, గోవా
4) చండీఘర్, పుదుచ్చేరి, లక్షద్వీప్

**44. కింది ప్రతిపాదనల్లో వాస్తవం కానిది ఏది?**
ఎ. భారతదేశంలో తీర రేఖ ఉన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సంఖ్య -13 (9+4)
బి. దేశంలో మూడు సముద్రాల తీర రేఖ గల రాష్ట్రం : తమిళనాడు, తీరం కోరమండల్
సి. భారతదేశం తూర్పు తీరం పొడవు కంటే పశ్చిమం వైపు తీరం పొడవు అల్పంగా ఉంటుంది
డి. డెల్టాలు లేని నదీముఖ ద్వారాలను నది వాయి లేదా ఉప్పు కొయ్య అంటారు
1) ఎ, సి 2) బి, డి
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**45. కింది వాటిలో సరైన జత ఏది ?**
ఎ. ప్రపంచంలో అతిపెద్ద ద్వీపం - గ్రీన్‌లాండ్
బి. ప్రపంచంలో అతిపెద్ద ద్వీపఖండం - ఆస్ట్రేలియా
సి. అనేక దీవుల సమూహాన్ని 'అర్చిపెలాగో' అంటే ఇండోనేషియా ప్రపంచంలో అతిపెద్ద ఆర్చిపెలాగో అని పిలుస్తారు
డి. ప్రపంచంలో ఖండ సంబంధ దీవులకు **ఉదా:** గ్రీన్‌లాండ్, మడగాస్కర్ దీవులు
1) ఎ, సి, డి 2) బి, సి
3) సి, డి 4) పైవన్నీ

**46. కింది ప్రతిపాదనల్లో సరికానిది గుర్తించండి.**
ఎ. నది ప్రవాహ మార్గంలో ఆవిర్భవించిన దీవులను ఎయిట్స్ అంటారు
బి. దీవులను సాగర జలాల అందమైన దృశ్యాలుగా పేర్కొంటారు. ఇవి అధికంగా పసిఫిక్ మహాసముద్రంలో ఉన్నాయి
సి. భారతదేశంలో కృత్రిమ ఆధార దీవి వెల్లింగ్టన్ దీవి
డి. అండమాన్ నికోబార్ దీవులు మయన్మార్‌లోని అరకాన్‌యోమా పర్వతాల అవిశిష్ట రూపాలు అనేది వాస్తవం కావు
1) ఎ 2) బి
3) సి 4) డి

**47. కింది వాటిని పరిశీలించి, వాస్తవం కానిది గుర్తించండి.**
1) మందాకిని లోయ-హిమాద్రి-ముస్సోరి పర్వత శ్రేణుల మధ్య ఉంది
2) కులు లోయ-రావి నది ఎగువ భాగాన, ధౌలాధర్-పిర్‌పంజల్ శ్రేణుల మధ్య ఉంది
3) వ్యాలీ ఆఫ్ గాడ్స్‌గా పిలిచేది కులు లోయ
4) కఠ్మాండు లోయ - హిమాద్రి - కారకోరంల మధ్య ఉంది

**48. కింది వాటిలో 'లడఖ్ పర్వత' శ్రేణికి చెందిన అంశం ఏది?**
ఎ. కారాకోరం పర్వత శ్రేణి దక్షిణ భాగాన్ని లడఖ్ శ్రేణిగా పేర్కొంటారు
బి. లడఖ్ శ్రేణికి ఉత్తరాన ఉన్న లడఖ్ పీఠభూమిని భారత శీతల ఎడారి అని పేర్కొంటారు
సి. లడఖ్ శ్రేణిలో ఎత్తయిన శిఖరం - స్టాక్ కాంగ్రి
1) ఎ, సి 2) బి
3) ఎ 4) ఎ, బి, సి

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 24.3 | 25.4 | 26.3 | 27.1 |
| 28.3 | 29.3 | 30.1 | 31.1 |
| 32.2 | 33.2 | 34.3 | 35.3 |
| 36.4 | 37.4 | 38.1 | 39.1 |
| 40.4 | 41.1 | 42.2 | 43.2 |
| 44.4 | 45.4 | 46.4 | 47.4 |
| 48.4 | | | |

శ్రీనివాస్
ఏకేఆర్ స్టడీసర్కిల్, వికారాబాద్